

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గిరిజన ఆశ్రమ, ప్రాథమిక పాఠశాలల్లో సీఆర్టీల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, బాలికల పాఠశాలల్లో మహిళా అభ్యర్థులను నియమించనున్నామని పేర్కొన్నారు. ఇంటర్, డీఎడ్, టెట్ పేపర్-1 తప్పని సరిగా ఉత్తీర్ణులై ఉండాలని సూచించారు. అభ్యర్థులను రాత, మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. శుక్రవారం నుంచి ఈ నెల 23 వరకు దరఖాస్తుల స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని డీటీడీవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పిం చాలని సూచించారు. ఈ నెల 25న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు.

పోచమ్మ విగ్రహం ప్రతిష్ఠ

దహెగాం, జూలై 17(ఆంధ్రజ్యోతి): ఒడ్డుగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆయన సతీమణి రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



చేనేత రుణమాఫీకి నిధులు మంజూరు

- జిల్లా వ్యాప్తంగా 34 మందికి లబ్ధి
- ముఖ్యమంత్రి ఆదేశాలతో చేనేతశాఖ కసరత్తు
- ఎన్నికల హామీ నెరవేర్చిన ప్రభుత్వం

కాగజ్‌నగర్ టౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులకు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీపై కీలక నిర్ణయం తీసుకున్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీ నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. రాష్ట్రంలో రుణాలు తీసుకున్న చేనేత కార్మికుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 34 మంది కార్మికులకు సంబంధించిన రూ. 17 లక్షలు మాఫీ చేస్తున్నారు. జిల్లాలోని 8 మందితో కూడిన కమిటీ కలెక్టర్ ఆదేశాలతో సర్వే చేపట్టి రాష్ట్ర కమిటీకి వివరాలతో నివేదికను అందజేయనుందని కాగజ్‌నగర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ (బెజ్జూరు) కార్య దర్శి నల్ల కనకయ్య చెప్పారు. గత మార్చినెలలో రుణమాఫీకి ఆర్థిక శాఖ నుంచి అనుమతులు రాగా, గైడ్‌లైన్స్ ప్రకారం అధికారులు అర్హులను గుర్తించడంతో నిధులు విడుదలయ్యాయి.

మగ్గాల పని చేసే..

జిల్లాలో మగ్గాల పని చేసే 30 మంది కార్మికులు 2014-17 సంవత్సరంలో తీసుకున్న రూ. లక్ష వ్యక్తి గత రుణాలు గతంలో మాఫీ అయ్యాయి. తిరిగి 2017-2024 మధ్య తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేశారు. కాగజ్‌నగర్‌లో 12 మందితో పాటు జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్కరు రూ. 50 వేల రుణం పొందారు. జిల్లా వ్యాప్తంగా 173 మంది కార్మికులు మగ్గాలు నేస్తున్నారు. చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తి గత రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని సంఘం నాయకులు తెలిపారు. రూ. లక్ష వరకు మాఫీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా రుణాలు, ఇతర వివరాలు పరిగణలోకి తీసుకొని నివేదికలు తయారు చేస్తున్నారు. గైడ్‌లైన్స్ ప్రకారం రుణమాఫీ అయిన తర్వాత ఆ మొత్తాలకు బ్యాంకుల నుంచి ఖాతాదారులకు సమాచారం అందిస్తారు.

త్వరలోనే అందించాలి: నల్ల కనకయ్య, చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం లిమిటెడ్ కార్యదర్శి



చేనేత కార్మికులకు మంజూరైన రుణమాఫీ డబ్బులు త్వరితగతిన కార్మికులకు అందించాలి. గతంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిర్ణ యం తీసుకోవడం సంతోషకరం. కాగజ్‌నగర్‌లో 21 జియోట్యాగ్ మగ్గాలు ఉన్నాయి. ఇందులో 30 మంది కార్మికులు పని చేస్తు న్నారు. వీరిలో గతంలో రుణం పొందిన 12 మందికి లబ్ధి చేకూరింది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు ఖరారు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. జిల్లాలోని 15 మండలాలు, 335 గ్రామ పంచాయతీల్లో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జడ్పీటీసీ స్థానాల్లో ఎలాంటి మార్పు లేక పోగా ఎంపీటీసీ స్థానాల్లో గతంలో 123 ఉండగా ప్రస్తుతం నాలుగు స్థానాలు పెరిగి 127కు చేరుకున్నాయి. జిల్లాలోని 335 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలోని 335 గ్రామ పంచాయతీల్లో 3,48, 368 మంది ఓటర్లు ఉండగా 16 మంది ఇతరులు ఉన్నారు. గత ఫిబ్రవరిలో ఎంపీటీసీ, సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకు రావడంతో ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది.

విద్యార్థుల పొలంబాట



పొలంలో రైతులతో కలిసి నారు తీస్తున్న విద్యార్థులు

పెంచికలపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పంటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు రైతు పడే కష్టాన్ని తెలియజేప్పేందుకు కుమరం భీం జిల్లా పెంచికలపేట మండలంలోని బొంబాయిగూడ పాఠశాల విద్యార్థులను గురువారం ఉపాధ్యాయులు పొలంబాట పట్టించారు. ఉపాధ్యాయులు జాఫర్, అనిల్ క్షేత్రస్థాయికి తీసుకెళ్లి వరి నాటు విధానాన్ని ప్రత్యక్షంగా చూపించేందుకు నాలుగు, ఐదో తరగతికి చెందిన 20 మంది విద్యార్థులను పొలాల్లోకి తీసుకెళ్లారు. ఆహారం ఉత్పత్తికి రైతులు పడే కష్టం, శ్రమను ప్రత్యక్షంగా చూపించేందుకే విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకొచ్చామని ఉపాధ్యాయు లు తెలిపారు. నిత్యం పాఠశాల గదుల్లో కూర్చుని బోర్డుపై పాఠాలు వినే విద్యార్థులు పొలంలో గంతులేస్తూ సరదాగా గడిపారు. స్వయం నారు తీసుకువచ్చి నాటు వేశారు.

దివ్యాంగులకు చేయూత

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు చేయూత నిచ్చేందుకు సహాయ ఉపకరణాల పథకం అమలు చేస్తున్నామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గురువారం దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన సహయ ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని జిల్లా సంక్షేమాధికారి భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు, సంక్షేమ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

కెరమెరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. హట్టి, అనార్‌పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, కెరమెరి ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. కాగా నిషాని గ్రామానికి చెందిన విద్యార్థి ఆత్రం వంశీకృష్ణకు తన తల్లి సమక్షంలో గురువారం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా తన చాంబర్‌లో గురువారం ల్యాప్‌ట్యాప్ అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ కష్ట పడి పట్టుదలతో చదివితే భవిష్యత్‌లో అపజయాలు ఉండవని సూచించారు.

నాణ్యమైన ఆహారం అందజేయాలి

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థలకు నాణ్య మైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని పోస్టు మెట్రిక్ బాలికల వసతి గృహంలో గురువారం వంట మనుషులకు నిర్వహించిన ఒక రోజు వ్యత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆమె వెంట పీఎంఆర్‌సీ ఎంవో పుర్క ఉద్ధవ్, ఏటీడీవోలు చిరంజీవి, శ్రీనివాస్, జీసీడీవో శకుం తల, ప్రధానోపాధ్యాయుడు జంగు, వార్డెన్ సాయి, అలీ, అశోక్ ఉన్నారు.

కారోబార్ల జేఏసీ జిల్లా కార్యవర్గం

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కారోబార్ల జేఏసీ జిల్లా కార్యవర్గాన్ని గురువారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జేఏసీ గౌరవ అధ్యక్షుడిగా వెంకటేశం, చైర్మన్‌గా నాగేశ్వర్, వైస్ చైర్మన్‌గా బాబాజీ, ప్రధాన కార్యదర్శిగా సంజీవ్‌గౌడ్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా మహేష్, సహాయ కార్యదర్శులుగా రమణ, నానయ్య, తిరుపతి, సుధాకర్ ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా శ్రీనివాస్, భీంరావు, సంజీవ్, విట్టు, సభ్యులుగా అన్నాజీ, తాహెర్, సిరాజ్, షబ్బీర్, సత్యనారాయణను ఎన్నుకున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ రమేశ్

కౌటాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని కౌటాల సీఐ రమేశ్ అన్నారు. కౌటాల పోలీసు స్టేషన్‌లో గురువారం వాలీబాల్ పోటీలను ఎస్సై విజయ్‌తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు సీఐ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీలను తమ జీవింలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు ఆకర్షితులైతే అనవసరమైన ఆలోచన రాకుండా సన్మార్గంలో నడిచే అవకాశం ఉందన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో పోలీసులు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. గామాల్లో అపరిచిత వ్యక్తులు, వస్తువులు కనబడినా సమాచారం అందించాలని సూచించారు.

సంస్మరణ సభను జయప్రదం చేయాలి

జైనూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఈ నెల 27న నిర్వహించే కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డిల సంస్మరణ సభను జయప్రదం చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కూటికె శంకర్, సిడం దార్ను కోరారు. మండల కేంద్రంలో గురువారం గ్రామీణ పేదల సంఘం అధ్వర్యంలో కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభ కరపత్రాలను విడుదల చేశారు.కార్యక్రమంలో నాయకులు గేడం జంగు, మెస్రం జంగు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

సిర్పూర్(టి), జూలై 17 (ఆంధ్రజ్యోతి): బస్టాండు నుంచి రైల్వే స్టేషన్ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణ అన్నారు. రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఏఈ క్రాంతి, తదితరులు ఉన్నారు.

అటవీ రేంజ్ కార్యాలయం ఎదుట

దిందా గ్రామస్థుల ఆందోళన



రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

చింతలమానేపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిందా గ్రామస్థులు కర్జెల్లి అటవీ రేంజ్ కార్యాలయం ఎదుట రవీంద్రనగర్-1 గ్రామంలో గురువారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. దిందా గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సురేష్- మంగ దంపతులు గురువారం మధ్యాహ్నం కర్జవెల్లి నుంచి చింతలమానేపల్లి వైపుకు బైక్‌పై వెళ్తున్న క్రమంలో అటవీ అధికారులు మార్గ మధ్యలో వచ్చి సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. భార్యను అక్కడే వదిలేసి సురేష్‌ను వాహనంలో ఎక్కించుకొని తీసుకెళ్లడం తో దిందా గ్రామస్థులు అటవీ కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అటవీ శాఖ దౌర్జన్యాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సురేష్‌ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని తీవ్రంగా కొట్టారని ఆరోపించారు. సురేష్‌ను వెంటనే విడుదల చేయక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సురేష్ భార్య మంగ మీడియా ఎదుట మాట్లాడుతూ ఒక దొంగను తీసుకెళ్లినట్లు తన భర్తను తీసుకెళ్లి ఇష్టానుసారంగా తీవ్రంగా చిత్ర హంసలకు గురి చేశారని వాపోయింది. తనను సైతం హింసించారని చెప్పింది. ఈ విషయమై ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో ఎక్బాల్‌ను వివరణ కోరగా సురేష్ దిందా గ్రామలో అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, పోడు భూముల విషయంలో కూడా భూ సేకరణ నడుస్తున్న దని తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందన్నారు. వారి ఆదేశాల తోనే సురేష్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారేమోనని, తాను స్థానికంగా లేనని తెలిపారు.

మరమ్మతులు చేపట్టాలి

సిర్పూర్(టి), జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాకిడి, హుడ్కిలి, నవేగాం, వెంకట్రావుపేట, జన్కాపూర్ తదితర గ్రామీణ ప్రాంత రోడ్లకు మరమ్మతులు చేయించాలని బీఆర్ఎస్ నాయకులు అస్లాంబిన్ అబ్దుల్లా ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో సత్యనారా యణకు వినతి పత్రం సమర్పించారు. అంతర్గత రోడ్లు వర్షాలకు అధ్వానంగా మారాయని రైతులు పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు అబ్దుల్లా, షేక్‌చాంద్, లలిత తదితరులు ఉన్నారు.

రెబ్బెన అటవీ రేంజ్‌ను సందర్శించిన ఎఫ్‌డీవో

రెబ్బెన, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన అటవీ శాఖ రేంజ్‌ను గురువారం ఎఫ్‌డీవో దేవిదాస్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. అనంతరం పోడు, ఇతర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌డీవోను సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో కె.బానేష్, డిప్యూటీ ఎఫ్ఆర్‌వో చంద్రమోహన్, ఎఫ్ఎస్ఓ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కాగజ్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం సీఎం రిలీఫ్ చెక్కులను బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆర్మీ శివకుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల మంజూరు

సిర్పూర్(యు), జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాండేయేర్ గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల మంజూరైందని వీటీడీఏ మండల చైర్మన్ కుమ్ర భీంరావు తెలిపారు. హైదారబాద్ నుంచి గురువారం ఆయన ఫోన్‌లో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శరత్, అదనపు కమిషనర్ సర్వేశ్వర్ రెడ్డి, దీలిప్‌కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేయడంతో స్పందించారని తెలిపారు.

పరిశుభ్రంగా ఉంచాలి

ఆసిఫాబాద్ రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కును పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ అన్నారు. 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గురువారం ఆయన చిల్డ్రన్స్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కును పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచాలన్నారు. ఎక్కువ గడ్డి ఉన్న చోట గ్రాస్ కట్టింగ్ చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని 8, 9, 10 వార్డులను సందర్శించారు. మురికి కాలువలను శుభ్రం చేయాలని అన్నారు. కాలనీవాసులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ రాజు, సిబ్బంది శంకర్, శ్రావన్, అశోక్, సందీప్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



మాట్లాడుతున్న పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే లక్ష్యమ ని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఆసిఫాబాద్, బాబాపూర్, తుంపల్లి, చిర్రకుంట తదితర పాఠశాలల్లో గురువారం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు ఫెరిసింగ్, సోనేరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్ అన్నారు. వెంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్న తులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి చర్చించారని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, తౌంతిరాజు, వేణుగోపాల్, ప్రకాష్, శ్రావణ్, పురుషోత్తం, అనిల్ పాల్గొన్నారు.

సరిపడా యూరియా అందక రైతుల అవస్థలు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

కాగజ్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో పేద రైతులకు యూరియా అందక తీవ్ర అవస్థలు పడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కాగజ్‌నగర్ మార్కెట్‌లో గురువారం రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రైతులు కూడా యూరియా లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తుంటే కాంగ్రెస్ దళారులు యూరియా దందా చేస్తూ ఒక బస్తాకు రూ.265 అయితే రూ.400 చొప్పున అమ్ముతున్నారని మండిపడ్డారు. సకాలంలో రైతులకు యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఇటు వైపు చూడక పోవడం దారుణమన్నారు. స్థానిక వ్యవసాయ అధికారులు, కలెక్టర్ రైతుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి సమస్య రాకుండా విత్తనాలు పెట్టే సమయానికి సరిపడా యూరియా అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, యూత్ కన్వీనర్ రాజు, పట్టణ అధ్యక్షుడు ముస్తాఫీజ్, అంజన్న, మనోహర్, రైతులు పాల్గొన్నారు.

అక్రమాలు చోటు చేసుకోవద్దు



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు చోటు చేసుకోవద్దని డీఆర్‌డీవో దత్తారావు అన్నారు. ఆసిఫాబాద్ మండలంలో 2024-25లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 506 పనులకు గాను రూ.8,33,10,866 ఖర్చు, మెటీరియల్ ఖర్చు రూ.23,83,939, మొత్తం రూ.8,56,94,808లకు సంబంధించిన నివేదికలను సామాజిక తనిఖీ బృందం చదివి వినిపించింది. 27 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులకు జరిమానాగా రూ.1,21,000, రికవరీ రూ.83 వేలు చేశామని డీఆర్‌డీవో దత్తారావు తెలిపారు. ఎఫ్ఏలు రవీందర్, అజయ్‌లు కూలీల దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారని వచ్చిన ఆరోపణలతో వారిని సస్పెండ్ చేశారు. పనుల కొలతల్లో తేడా ఉన్నందున క్షేత్ర సహాయకుడైన కేశవ్, టీఏ జయవంతరావు సస్పెండ్‌కు ఆదేశించారు. ఆసిఫాబాద్ ఎఫ్ఏ రమేష్, అనీల్‌లు బాగా పని చేశారని ఈ సందరంగా అభినందించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, రాష్ట్ర టీం మేనేజర్ వేణు, ఎంపీడీవో శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోల్ అధికారి రమేశ్, ఇతర అధికారులు ఆంజనేయులు, మల్లేష్, రవి, బుచ్చన్న, చంద్రశేఖర్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి



వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రాణహిత వరద నీటి కారణంగా రైతులు సాగు చేస్తున్న పంటలు నీట మునిగి తీవ్రంగా నష్ట పోయారని, ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని తలాయి, సోమిని, తిక్కపల్లి తదితర గ్రామాల్లో వరద నీటికి తీవ్రంగా నష్ట పోయిన పంటలను గురువారం మాజీ ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట మునిగి పంటలు నష్ట పోయిన వాటిని తక్షణమే వ్యవసాయ శాఖ సర్వేలు జరిపించి రైతులకు పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. చింతలమానేపల్లి మండలంలోని దిందా గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతుండగా అటవీ అధికారులు వచ్చి ఇల్లు కట్టవద్దని నోటీసులు జారీ చేసి సురేష్ జీపులోకి ఎక్కించుకొని పోయారని ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. కోనప్ప వెంట నాయకులు బషరత్‌ఖాన్, సకారాం, వెంకన్న, సతీష్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్, అమీరుద్దీన్, సాయి, భూపతి, అనీల్, శంకర్, తదితరులు ఉన్నారు.

పూర్తి స్థాయి వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రెండు పడక గదుల ఇళ్లల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోరిగాం ఆశ్రమ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించి సిద్ధం చేయాలన్నారు. విద్యుత్, రోడ్లు భవనాల, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు వివిధ రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా మాట్లాడుతూ బోరిగాం శివారులో 12 బ్లాక్‌లలో 228 రెండు పడక గదులు నిర్మించారని అన్నారు. ఇంకా మిగిలిన ఇళ్లను వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, తహసీల్దార్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో పోషకాహార లోపాన్ని నియంత్రించాలి

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో పోషక ఆహార లోపం తలెత్తకుండా చూడాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్‌చాంబర్‌లో గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, యూనిసెఫ్ ప్రతినిధులతో జిల్లాలో పోషక ఆహార లోపం కలిగిన పిల్లల నిష్పత్తిని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లలో పోషక ఆహారం లోపం కలిగిన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలన్నారు. పోషక ఆహారం లోపం గల వారిని గుర్తించాలని, వారికి సకాలంలో పోషక ఆహారం, అవసరమైన మందులు అందించి పోషకాహారాలు లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సీతారాం, యూనిసెఫ్ పోషకాహార నిపుణురాలు డాక్టర్ ఖ్యాతితివారి, న్యూట్రిషన్ ఆఫీసర్ రేష, బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

బెజ్జూరు, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన లెండుగూరె భీంరావు(55) అనే వ్యక్తి గురువారం తన పత్తి చేనులో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భీంరావు భార్య ఆరేళ్ల క్రితం మృతి చెందింది. అప్పటి నుంచి మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో తరుచూ చనిపోతానని అంటుండేవాడని ఈ క్రమంలో మద్యం మత్తులో తన పత్తి చేనులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పత్తి చేల వైపు వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు వివరాలు సేకరించారు. భీంరావు కుమారుడు ఆశ్విక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

క్షుద్రపూజల కలకలం

బెల్లంపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కన్నాలబస్తీలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చేసిన క్షుద్ర పూజలు కలకలం రేపాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కన్నాల బస్తీకి చెందిన మధూకర్ అనే సింగరేణి కార్మికుడు ఇంటి నుంచి బయటకు వెళ్తున్న క్రమంలో నిమ్మకాయలు, కుంకుమ పసుపు, అన్నం ముద్దలు ఉన్నాయి. ఎవరో గిట్టని వారు క్షుద్ర పూజలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కన్నాల బస్తీ పరిసర ప్రాంతాల వాసులు క్షుద్ర పూజలు చేసిన ఘటనలో ఆందోళనకు గురయ్యారు.

జీవో 49ని రద్దు చేయాలి

బెజ్జూరు, జూలై 17(ఆంధ్రజ్యోతి): టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవో 49ని వెంటనే రద్దు చేయాలని గురువారం తహసీల్దార్‌కు ఆదివాసీ ఆనయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ జీవో 49 అటవీ ప్రాంతంలోని గిరిజనులను అడవి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సకా రాం, పుల్లయ్య, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీలు జలమయం



కాగజ్‌నగర్‌లోని పాకిజనగర్‌లో ఇళ్ల ఎదుట చేరిన వరదనీరు



ఆసిఫాబాద్‌లో కాలనీల్లో పారుతున్న వరదనీరు

ఆసిఫాబాద్/కాగజ్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆసిఫాబాద్‌తో పాటు, కాగజ్‌ననగర్ పట్టణం, మండలంలో గురువారం గంట పాటు భారీ వర్షం కురిసింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆకాశం ఒక్క సారిగా మేఘావృతమై కారు మబ్బులతో చిమ్మచీకట్లు అలుముకున్నాయి. సుమారు గంట సేపు ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురువడంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో పైకాజీగర్ కాలనీలో వరద నీరు భారీగా వచ్చి చేరింది. రోడ్లు చెరువులను తలపించాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం కురిసినప్పుడల్లా కాలనీలో వరద నీరుతో నిండుకుపోయి పూర్తిగా జలమయమవుతున్నాయని, సంబంధిత అదికారులకు ఈ విషయాన్ని విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షంతో పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద వరద నీరు రోడ్లపై వచ్చి చేరడంతో పాదచా రులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. బ్రాహ్మణవాడలో రోడ్లపై వరద నీరు భారీగా వచ్చి చేరింది. చెక్ పోస్టు కాలనీ, జన్కాపూర్, ఎస్సీ కాలనీ వరద నీరు వచ్చి చేరడంతో రోడ్లన్ని బురద మయంగా మారాయి. కాగా జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి) లో గురువారం అత్యధిక వర్షపాతం నమోదు అయింది. ఆసిఫాబాద్ మండ లంలో 33 మిల్లీమీటర్లు, కాగజ్‌నగర్‌లో 57.3, సిర్పూర్ (టి)లో 36.3, రెబ్బెనలో 27, కౌటాలలో 9.5 కెరమెరిలో 7.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం పది గంటలకు భారీ వర్షం కురిసింది. గంట పాటు వర్షం కురువడంతో లోతట్టు ప్రాంతాలైన సంజీవయ్య కాలనీ, మార్కెట్ ఏరియాలో పలు కాలనీల్లోకి వరదనీరు చేరింది. దిగువన ఉన్న ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. ఎలు దుకాణాల్లో బయట ఉన్న సామగ్రి తడిసి పోయింది. డ్రమ్ములు వరదలో కొట్టుక పోయాయి. శ్రీరాంకాలనీతో పాటు పాకిజా నగర్‌లో డ్రైనేజీ నిండిపోయి ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. మండలంలో కూడా ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలైన సీబాపు కాలనీ, భట్టుపల్లితో పాటు పలు కాలనీల్లోని ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

సరిహద్దు గ్రామాలు తెలంగాణవే

కెరమెరి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పరందోళి, మొక్డంగూడ, అంతాపూర్, బోలాపటార్, ఎస్సాపూర్, నారాయణ్ గూడతో పాటు సరిహద్దు గ్రామాలన్నీ తెలంగాణ ప్రాంతానివే అని మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం అన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పరందోళితో పాటు సరిహద్దు గ్రామాలన్నింటినీ మహారాష్ట్రలో కలుపుకుంటామని అనడం సరికాదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా మాత్రమే గ్రామాలు విలీనం చేసుకోవాల కోరారు. వివాదస్పద వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. సమావేశంలో నాయకులు మోతిరాం, యూనుస్, అంబాజీ, రూప్‌లాల్‌నాయక్, జగన్నాథ్‌రావు, రాజయ్య పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాలను తెలంగాణలో కొనసాగించాలి



కలెక్టరుకు వినతిపత్రం ఇస్తున్న సరిహద్దు గ్రామాల ప్రజలు

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలను తెలంగాణలోనే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కెరమెరి మండలంలోని అంతాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, నారాయణగూడ, పరందోళి (మహారాజ్ గూడ) గ్రామాల్లో 50 సంవత్సరాలుగా నివసిస్తున్నామని చెప్పారు. తమ గ్రామాల సరిహద్దు సమస్య వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందన్నారు. తాము తెలంగాణ రాష్ట్రం నుంచి అటవీ హక్కు పత్రాలు, రేషన్ కార్డులు, ఓటరు కార్డులు, కులధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌సీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను అరికట్టాలి

ఆసిఫాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పోలీసు అధికారులు జిల్లాలోని పలు పాఠశాల లు, కళాశాలల్లో, గ్రామాల్లో యువత, ప్రజలకు మాదకద్రవ్యాలను అరికట్టడంతో తీసుకునే చర్యలపై అవగాహన కల్పిస్తున్నారని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారంఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల ప్రభావాన్ని అరికట్టడం, యువతకు సానుకూల దిశగా ప్రేరేపించడం లక్ష్యంగా కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. గత నెలలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.

మహిళా సాధికారతకు పెద్దపీట



మాట్లాడుతున్న జీఎం దేవేందర్, పాల్గొన్న అధికారులు

మందమర్రిటౌన్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణి యాజమాన్యం మహిళా సాధికారత కు పెద్దపీట వేస్తోందని జీఎం దేవేందర్ అన్నారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో గురువారం మగ్గం వర్కు శిక్షణ పొందుతున్న మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. మందమర్రి ఏరియాకు మగ్గం వర్కు డిజైన్ డెవలప్ మెంట్ వర్కుషాపు (డీడీడబ్ల్యూ) మంజూరైంద న్నారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్నికల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ డెవలప్‌మెంట్ కమిషనర్ (హస్తకళలు) కార్యాలయం హ్యాండ్ క్రాఫ్ట్ సర్వీసు సెంటర్ వరంగల్ వారు 2025-26 ఆర్థిక సంవత్సరానికి దీన్ని మంజూరు చేశార న్నారు. 25 రోజుల పాటు ఈ వర్కుషాపు ఉంటుందన్నారు. మహిళల ఆర్థిక స్వయం ప్రతిపత్తి కోసం సింగరేణి ముందుకు వెళ్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి ఆధ్వర్యంలో కంప్యూటర్, ఎంబ్రాయిడరీ, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు అంది స్తున్నామన్నారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని షాపులు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. సింగరేణి యాజమాన్యం మహిళ సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. మొదటి బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. జరీ జర్దోజి క్రాఫ్ట్ శిక్షణ తీసుకుంటున్న 30 మందికి పెహచాన్ ఐడీ కార్డు , హ్యాండ్ క్రాఫ్ట్ సర్వీ సెంటర్ వరంగల్‌తో జారీ చేయబడుతుందన్నారు. ఈ కార్డు వల్ల భారతదేశంలో ఎక్కడైనా నిర్వహించే ఎగ్జిబిషన్‌లో తయారు చేస్తున్న ఉత్పత్తులను విక్ర యించ డానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వర్కుషాపును సద్వినియోగం చేసుకుని మహిళలు ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్యాంసుందర్, బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, సీనియర్ పీవో శంకర్, శిక్షకులు అన్సారీ, మగ్గం వర్కు శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు మెరుగుపర్చాలి

శ్రీరాంపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సీసీసీ టౌన్‌షిప్‌లోని నందనవనం పార్క్‌లో సౌకర్యా లు మెరుగుపర్చాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా కోరారు. ఈ మేరకు ఆయన ఏరియా జీఎం ఎం శ్రీనివాస్‌కు గురువా రం వినతిపత్రం అందించారు. సింగరేణిలోని శ్రీరాంపూర్ డివిజన్‌లో ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు, పిల్లల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన నందనవనం పార్కులో సరైన సౌకర్యాలు లేవన్నారు. పార్కులో సరైన వెలుతురు పడడం లేదని, వాకింగ్ ట్రాక్ సక్రమంగా లేదని, పార్కుకు వచ్చేవారు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె కిషన్‌రావు, గుని గంటి నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.



జీఎంకు వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు



సింగరేణి పీఆర్‌వోకు జర్నలిజంలో డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న శ్రీకాంత్

శ్రీరాంపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి (పీఆర్వో)గా పని చేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ జర్నలిజంలో డాక్టరేట్ పట్టాపొందారు. నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్శిటీలో గురువారం నిర్వహించిన రెండో స్నాతకోత్స వంలో శ్రీకాంత్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పట్టాను అందించారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేస్ స్టడీ' అనే అంశంపై పరిశోధనాత్మక పత్రాన్ని ఆయన సమర్పించారు. శ్రీకాంత్ పీహెచ్‌డీ సాధించడంపై సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అభినందనలు తెలిపారు.

నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ శిక్షణ

రెబ్బెన, జూలై 17 (ఆంధ్రజ్యోతి): హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ శిక్షణ ఇవ్వనున్నట్లు జీఎం విజయభాస్కర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హెవీగూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ మూడేళ్ల అనుభవం, ఎస్సెస్సీ విద్యార్హత కలిగిన యువకులు అర్హులని పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా 60 మందికి అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు ఏరియా ఎంవీటీసీలో ప్రాథమిక శిక్షణ, ఆగస్టు 11వ తేదీ నుంచి 23 వరకు ఆర్‌జీ1 ఏరియాలో ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందని, 21న తేదీ లోపు సంప్రదించాలని జీఎం సూచించారు.

ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాలకు చెందిన ప్రమోద్, హితేష్(29), చిరంజీవి, శివమోహిత్ ల్యాంకోహిల్స్‌లో నివసిస్తున్నారు. ప్ర మోద్, హితేష్ సోదరులు. హితేష్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 16న ప్రమోద్ డ్యూటీకి వె ళ్లగా హితేష్ ఫ్లాట్‌లోనే ఉన్నాడు. అతడికి సోదరుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో ప్ర మోద్ చిరంజీవికి ఫోన్ చేసి తన సోదరుడు ఫోన్ ఎత్తడం లేదని, ఫ్లాట్‌కు వెళ్లి చూడమని చెప్పాడు. అతడు ఫ్లాట్‌కు వెళ్లి చూసేసరికి హితేష్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రమోద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సోదరుడు హితేష్ ఓ అమ్మాయిని ప్రేమించాడని, నాలుగు నెలల క్రితం వారు విడిపోయారని, అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు

'సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి'

భీమిని, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో భీమిని, కన్నెపల్లి మండలాల వైద్య సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, వైద్యులు అనిల్ కుమార్, సీహెచ్‌వో జలపతి, సూపర్‌వైజర్ ఇందిర, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, భీమిని, కన్నెపల్లి మండలాల ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కార్యదర్శులతో సమీక్ష సమావేశం

జైపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో గురువారం పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌పై కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పలు అంశాలపై కార్యదర్శులకు వివరించారు. తహసీల్దార్ వనజారెడ్డి, మెడికల్ ఆఫీసర్ ముస్తాఫా, పంచాయతీరాజ్ ఏఈ రాజ్‌కుమార్, మిషన్ భగీరథ ఏఈ వినయ్, పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

కోటపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలుతున్న 33 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. రాంపూర్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్రకు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయగా ఒక బొలేరోలో రేషన్ బియ్యం పట్టుబడిందన్నారు. డ్రైవర్ సంజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. సివిల్ సప్లై అధికారుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

హెచ్‌ఎంను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ ఆందోళన

కోటపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : కోటపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం అశోక్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం బీఆర్ఎస్ నాయకులు పాఠశాల ముందు ఆందోళన నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినులను వేధించి అసభ్యంగా ప్రవర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని బదిలీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజారమేష్ పేర్కొన్నారు. ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేసేంత వరకు విడిచి పెట్టేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ సాంబగౌడ్, చెన్నూరు మాజీ సర్పంచు సాధనబోయిన కృష్ణ, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి పాల్గొన్నారు.

సకాలంలో ఎరువులు ఇవ్వాలని ధర్నా

రైతులకు సకాలంలో ఎరువులు ఇవ్వాలంటూ గురువారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఎరువులు ఇవ్వలేని కార్మిక మంత్రి వివేక్‌వెంకట స్వామి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రాజారమేష్ అన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ సాంబ గౌడ్, యూత్ అధ్యక్షుడు విద్యాసాగర్, చెన్నూరు మాజీ సర్పంచు సాధన బోయిన కృష్ణ, మాజీ ఎంపీ పీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె బాపు, మాజీ ఛైర్మన్ రాంలాల్‌గిల్డా, మాజీ కౌన్సిలర్ మహేష్, నా యకులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధి పనులపై సమీక్ష

కోటపల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ పథకాల కింద ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పనులు, వాటి పరిస్థితి, పనులు పూర్తి చేయడానికి పట్టేకాలం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీవో అక్తర్ మొహినోద్దీన్, ఏపీవో వెంకటేశ్వర్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ ఆర్థిక సాయం

దండేపల్లి జూలై 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన మెరుగు సత్యనారాయణ కొద్దిరోజుల క్రితం ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌తో గాయపడ్డాడు. ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ రూ 5వేల ఆర్థిక సాయం అందజేశారు. వీటిని గురువారం గడ్డం వంశీ అన్న యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు దమ్మ సునీల్ గాయపడిన సత్యనారాయణ ఇంటికి వెళ్లి రూ 5వేల నగదును అందజేసి అండగా నిలిచారు.

వంద రోజులు...వంద శాతం..!

(5వ పేజీ తరువాయి)

సూచనలు, సలహాలు అందజేసేవారు. తద్వారా వంద రోజుల్లో మండలాన్ని సంపూర్ణ అక్షరాస్య తగల మండలంగా తీర్చిదిదారు. అక్షరాస్యులుగా మారిన వారికి పరీక్ష నిర్వహించి, యోగ్యతా పత్రాలు సైతం కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

కుట్టు శిక్షణ సైతం..

రాత్రి బడులకు అదనంగా మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో మహిళలకు ఉపాధి కల్పించేందుకు ప్రతి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుట్టు శిక్షణ నేర్చుకున్న ప్రతీ ఒక్కరికి ఐదు నుంచి 10 మందిని అక్షరాస్యులుగా మార్చే బాధ్యతను అధికారులు అప్పగించారు. అలా నిర్ణీత గడువులోగా మండలంలో నూరు శాతం అక్షరాస్యత సాధ్యపడింది. ఇలా కలెక్టర్ చొరవతో మండలంలో అక్షరాస్యతా పెంపొందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పించారు.

ఓరియంట్ యాజమాన్యం సహకారంతో...

మండలంలోని దేవాపూర్‌లోగల ఓరియంట్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం సహకారంతో ప్రత్యేక కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. నిరక్షరాస్యులకు విద్యను బోధించే వలంటీర్లకు వేతనాలు, ఇతర త్రా ఖర్చులు దాదాపు రూ. 13 లక్షల మేర ఓరియంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం భరించినట్లు అధికారులు తెలిపారు.

గిరిజన మండలం కావడంతోనే..

కలెక్టర్ కుమార్ దీపక్

ఏజెన్సీ ఏరియాలోని గిరిజన మండలం కావడం తోనే కాసిపేటను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకోవలసి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడాలేని విధంగా కాసిపేట లోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి వంద శాతం అక్షరాస్యతను సాధించగలిగాము. వివిధ శాఖల అధికారులు తోడ్పాటు నందించడంతోనే కార్యక్రమం విజయ వంతం అయింది.

సంక్షిప్త సమాచారం

హాజీపూర్: ఒకరి ఆత్మహత్యకు కారణమైన ఆరుగురిని గురువారం హాజీపూర్ పోలీసులు అరెస్టు చేశారు. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండ సునీత భూమయ్యలు హాజీపూర్‌లో నివాసం ఉంటున్నారు. ముల్కల్లలోని సమీప బంధువులు సునీతను వేధించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు నేరస్థులుగా భావిస్తున్న రాజేశ్వరి, సుమన్, జయకుమార్, సురేందర్, మౌనిక, వినోద్ కుమార్‌లను లక్సెట్టిపేట కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

బెల్లంపల్లి: ఎస్సీ బాలుర హాస్టల్ నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నాయకులు నిరసన చేపట్టారు. పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరన్ నాయకులు సురేశ్, మధు, అవినాశ్, రాహుల్‌లు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఈ నెల 19న ర్యాపిడ్ ఇన్విటేషన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరాజ్ ఉర్ రహమాన్, జిల్లా అధ్యక్షుడు దామర్ల సిద్దయ్య, జిల్లా ఛైర్మన్ కనకయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 7,9,11,13,15,17 బాల బాలికలకు పోటీలు నిర్వహిస్తా మన్నారు. వివరాలకు 6305502409లో సంప్రదించాలన్నారు.

చెన్నూరు : కొమ్మెర గ్రామంలో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 167 మందికి వైద్య పరీక్షలు చేశారు.

చింతన

అంతటా ఆయనే!

ఏ సుఖశాంతుల కోసం అన్వేషిస్తున్నామో అవి తమలోనే ఉన్నాయనే విషయం చాలామందికి తరచుగా అర్థం కాదు. శాంతిని పొందాలంటే ప్రత్యేకంగా ఏదో చెయ్యాలనుకుంటారు. అందువల్లనే నా దగ్గరకు వచ్చేవారిలో చాలామంది "మమ్మల్ని ఆశీర్వదించండి" అని అడుగుతూ ఉంటారు. కానీ సమస్త సృష్టిని రచించిన ఆ దివ్యశక్తి హస్తం తమపై ఉందని వారు గుర్తించడం లేదు. నక్షత్రాలను, సూర్య చంద్రులను, ఈ భూమిని సృష్టించినవాడి ఆశీర్వాదం అందరి వెంటా ఉంది. మీలోనికి శ్వాస వస్తూ, పోతున్నంతకాలం ఆయన చెయ్యి మీ తలపై ఉన్నట్టే! కాబట్టి ఏ ఇతర ఆశీర్వాదం మీకు అవసరం లేదు. అన్నీ మీ సమక్షంలోనే ఉన్నాయి. కానీ మీ లోపలి నేత్రాలను తెరిచినప్పుడు మాత్రమే సత్యమేమిటో మీకు గోచరిస్తుంది. ఏదో చేయడం వల్ల శాంతి చేకూరదు. చాలామందికి ఈ విషయంలో ఎన్నో అపోహలు ఉంటాయి. ఏ శాంతి కోసం మీరు అన్వేషిస్తున్నారో... అది బయట ఎక్కడో లేదనీ, మీలోనే ఉందనే విషయాన్ని హృదయంతో మీరు గ్రహించలేనప్పుడు... మీకు అన్నీ ఉన్నప్పటికీ ఏదీ సాధించలేరు.

తప్పు అక్కడే ఉంది...

నేను మీకొక చిన్న కథ చెబుతాను. పూర్వం ఒక వ్యక్తి ఒక కొండమీద చిన్న పూరి గుడిసెలో ఉండేవాడు. పొద్దున్నే పక్షుల కిలకిలరావాలను విని నిద్రలేచి, తన దైనందిన కార్యక్రమాలు నిర్వహించేవాడు. ఒక రోజు అతను లేచేసరికి ఏదీ కనిపించడం లేదు. 'సూర్యుడు ఇంకా ఉదయించడం లేదు' అనుకున్నాడు. అంతా చీకటిగా ఉందని అగ్గిపుల్ల వెలిగించాడు. కానీ ఆ వెలుగు కూడా కనిపించలేదు. బయటకు వెళ్ళాక ఎండ తగిలింది, కానీ సూర్యుడు కనిపించలేదు. 'ఈ రోజు సూర్యుడు ఎందుకో వెలుగు ఇవ్వడం లేదు' అనుకున్నాడు. ఇంతలో ఒక సాధువు అటువైపు వెళ్తూ... ఇతన్ని పలకరించాడు. ఆయనకు తన సమస్యను ఈ వ్యక్తి చెప్పుకున్నాడు. "సూర్యుడి వెలుగు లేకపోవడం కాదు, నీ కళ్ళలో ఏదో లోపం ఉంది" అన్నాడు ఆ సాధువు. అప్పుడు తప్పు ఎక్కడ ఉందో ఆ వ్యక్తికి తెలిసింది. అతనికి కళ్ళు సరిగ్గా కనిపించకపోవడం వల్లనే సూర్యుడి వెలుగు కనిపించలేదు. అంతా చీకటిగా అనిపించింది.



ఆ సంగతి మరువకండి...

మనలో చాలామంది ఏదో ఒక సందర్భంలో భగవంతుడితో "నువ్వంటూ ఉంటే నా ముందుకు రా!" అని సవాలు చేసే ఉంటారు. కానీ కష్టనష్టాలు ఎదురైనప్పుడు మాత్రమే మనం భగవంతుడివైపు చూస్తాం. అంతకుముందు మన దైనందిన కార్యకలాపాలలో లీనమై ఉంటాం. ఈ ప్రపంచంలో భగవంతుడు లేని చోటంటూ ఏదైనా ఉందేమో చెప్పగలరా? ఆయన అంతటా వ్యాపించి ఉన్నాడు. మీరు అంతర్ముఖంగా చూస్తే... అక్కడ మీకు ఆయన కనిపిస్తాడు. ఈ విషయాన్ని అర్థం చేసుకున్నప్పుడు... ఆయన సదా మనతోనే ఉన్నప్పటికీ ఆయనను మనం ఎప్పుడూ చూడలేదని, అందుకే ఈ ప్రాపంచిక జంజాటాలనే భారాన్ని మోస్తున్నామని మనకు బోధపడుతుంది. ఆయనను గుర్తించలేకపోతే... ఉత్త చేతులతో వచ్చిన మనం ఉత్త చేతులతోనే మిగిలిపోతాం. ఈ ప్రపంచంలో 'జీవితం' అనే పువ్వు నుంచి మకరందాన్ని సేకరించే మార్గాన్ని మనం తెలుసుకోవాలి. అది తెలియకపోతే ఇలాగే ఉండిపోయి ఆకలితో అలమటిస్తాం. మీ జీవితంలో ఏది జరిగినప్పటికీ... మీరు ఎంతో సౌభాగ్యశీలులు అనే విషయం మాత్రం ఎన్నటికీ మరువకండి.



ప్రేమ్‌రావత్
9246275220

ఆలయ దర్శనం



యోగఫలాలు అందించే అగస్త్యేశ్వరుడు

త్రికాలవేదిగా ఖ్యాతిగాంచిన అగస్త్య మహర్షి గొప్ప తపస్సంపన్నుడు. ఆయన త్రేతాయుగంలో ప్రతిష్ఠించినవిగా పేరుపొందిన అయిదు ఆలయాలు... పంచ అగస్త్యేశ్వర ఆలయాలుగా ప్రసిద్ధి చెందాయి. అవి పూర్వ తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని తాపేశ్వరం, ఆర్తమూరు, మండపేట, వల్లూరు, చెల్లూరులలో ఉన్నాయి. తాపేశ్వరంలో (ప్రస్తుత కోనసీమ జిల్లా) పశ్చిమాభిముఖంగా ఉన్న శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించినవారికి అద్భుతమైన యోగ ఫలితాలు లభిస్తాయని ప్రతీతి. ఈ ఆలయానికి ఉత్తరదిశగా తుల్యభాగ నది ప్రవహిస్తున్నందున... దీన్ని సందర్శిస్తే కాశీలోని విశ్వేశ్వరుని దర్శించిన ఫలాన్ని పొందుతారనేది భక్తుల నమ్మకం.



వాతాపి జీర్ణం...

స్థల పురాణం ప్రకారం... త్రేతాయుగంలో వాతాపి, ఇల్వలుడు అనే ఇద్దరు రాక్షసులు ఉండేవారు. వారు కామరూపులు. వాతాపిని ఇల్వలుడు గొర్రెగా మార్చి, ఆహారం వండి, తమ ఇంట పితృకార్యం పేరుతో బాటసారులకు భోజనాలు పెట్టేవాడు. వారు తిన్న తరువాత... "వాతాపీ బయటకు రా" అని ఇల్వలుడు పిలవగానే... భోజనాలు చేసినవారి ఉదరాలను చీల్చుకుంటూ వాతాపి వచ్చేవాడు. అలా మరణించినవారిని ఇల్వలుడు, వాతాపి రాక్షస రూపాల్లోకి మారి ఆరగించేవారు. ఈ విషయం తెలిసిన అగస్త్యుడు వారి వద్దకు వెళ్ళి, భోజనం చేసిన తరువాత "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అన్నాడు. అగస్త్యుడి ఉదరంలో కామరూపంలో ఉన్న వాతాపి పూర్తిగా జీర్ణమైపోయాడు. అందుకనే ఇప్పటికీ ఇళ్ళల్లో పిల్లలకు ఉగ్గు పట్టిన తరువాత పెద్దలు "జీర్ణం, జీర్ణం, వాతాపి జీర్ణం" అంటారు. ఆ తరువాత ఇల్వలుణ్ణి కూడా తన తపశ్శక్తితో అగస్త్యుడు సంహరించాడు. వారిలో బ్రాహ్మణత్వం ఉండడం వల్ల అగస్త్యుడికి బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంది. ఆయన శివుణ్ణి ప్రార్థించి, స్వామి అనుగ్రహంతో ఇక్కడ శ్రీ ఉమా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామిని ప్రతిష్ఠించడంతో... ఆయనకు చుట్టుకున్న బ్రహ్మహత్యాపాతకం నశించింది. ఈ ఊరి పేరు పూర్వం 'వాతాపిపురం' కాగా... కాలక్రమేణా తాపేశ్వరంగా మారింది.

ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీఅగస్త్యేశ్వర స్వామితో పాటు సంతోషిమాత, శ్రీరాముడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయాన్ని సందర్శిస్తే కాశీలోని విశ్వేశ్వరుని దర్శించిన ఫలాన్ని పొందుతారనేది భక్తుల నమ్మకం.

అత్యంత పురాతనం

ఈ ఆలయ ప్రాంగణంలో శ్రీఅగస్త్యేశ్వర స్వామితో పాటు సంతోషిమాత, శ్రీరాముడు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కూడా ఉన్నాయి. అగస్త్యేశ్వర స్వామి కళ్యాణాన్ని ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని, ఈ ఆవరణలో ఉన్న రెండు నాగమల్లి చెట్లకు సుమారు 200 సంవత్సరాల చరిత్ర ఉందని డెబ్బయ్యేళ్ళ నుంచి ఆలయ అర్చకుడిగా ఉన్న శంకరమంచి సుబ్రహ్మణ్య శర్మ చెప్పారు. ఆలయ ప్రాంగణంలోని ప్రాచీనమైన గిలకబావిలోని నీటినే స్వామి అభిషేకాల కోసం నేటికీ వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. కాగా కొన్నేళ్ళ క్రితం ఈ ఆలయాన్ని స్థానిక సురుచి ఫుడ్స్ యజమాని పోలిశెట్టి మల్లిబాబు సుమారు కోటి రూపాయల ఖర్చుతో పునర్నిర్మించారు. ఇది తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన చెబుతున్నారు. కాకినాడ నుంచి రామచంద్రపురం మీదుగా, రాజమండ్రి నుంచి జొన్నాడ, ఆలమూరు, మండపేట మీదుగా తాపేశ్వరం చేరుకోవచ్చు.

• సి.ఎస్.మూర్తి
8328143489

సందేశం


కష్టాల్లో సహనం

"కష్టం వెనుక నిశ్చయంగా సుఖం ఉంటుంది. ఏ ఒక్కరి మీదా వారు భరించేగలిగేదానికన్నా ఎక్కువ భారాన్నీ, బాధ్యతను అల్లాహ్ మోపడు" అని అంతిమ దైవప్రవక్త మహమ్మద్ ఒక సందర్భంలో చెప్పారు. దానికి ఉదాహరణగా పేర్కొనే కథ ఇది. ఒక ఊరిలో ఒక బాలుడు ఉండేవాడు. అతను ఊరి చివర్లో ఉండే పాఠశాలలో చదివేవాడు. అతనికి ప్రకృతి అంటే చాలా ఇష్టం.

ఒక రోజు అతని ఉస్తాద్ (గురువు) పిల్లలకు పాఠం చెబుతూ... "తను సృష్టించిన ప్రతిదానిలో అల్లాహ్ ఒక హిక్మత్ (జ్ఞానం) ఉంచాడు. దాన్ని మనం కచ్చితంగా గమనించాలి" అని బోధించారు. ఈ మాటలు ఆ బాలుడి మనస్సులో బలంగా నాటుకుపోయాయి. ఆ రోజు సాయంత్రం తన ఇంటి దగ్గర ఉన్న తోటలోకి వెళ్ళాడు. అతనికి ఒక పట్టుపురుగు కనిపించింది. ఆ పురుగు తన చుట్టూ ఒక గూడు తయారు చేసుకుంటోంది. ఆ బాలుడికి చాలా ఆశ్చర్యం కలిగింది. 'ఈ పురుగు ఇలా ఎందుకు చేస్తోంది? ఆ తరువాత దాని నుంచి బయటకు రావడానికి ఎందుకు అన్ని కష్టాలు పడుతోంది?' అని ఆలోచించాడు.

కొద్ది రోజులకు ఆ పురుగు పెద్దదయింది. రెక్కలు రావడం కోసం శ్రమ పడుతోంది. ఈ దశను గమనించిన ఆ బాలుడి హృదయం చలించిపోయింది. దానికి సాయం చెయ్యాలనుకున్నాడు. దాని చుట్టూ ఉన్న గూడును (కోకూన్) ఒక చిన్న కత్తెరతో మెల్లగా కత్తిరించాడు. అప్పుడు ఆ పురుగు బయటకు వచ్చింది. కానీ రెక్కలు బలహీనంగా ఉండడంతో ఎగరలేకపోయింది. కొద్దిసేపటికే ప్రాణం కోల్పోయింది. ఆ బాలుడు తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయాడు. మర్నాడు బడికి వెళ్ళి... తను చేసిన పనిని గురువుకు చెప్పాడు.

అప్పుడు ఆ గురువు "నాయనా! ఇలాంటి ప్రతి శ్రమలో అల్లాహ్ జ్ఞానాన్ని ఉంచాడు. ఆ పురుగు తన శరీరాన్ని ఒత్తిడి చేసి బయటకు రావడం ద్వారా దాని రెక్కలకు బలం వస్తుంది. నువ్వు చేసిన సాయం నీకు దయగా కనిపించవచ్చు. కానీ అది సాయం కాదు. అల్లాహ్ కొన్ని పరీక్షల ద్వారా మనల్ని బలోపేతం చేస్తాడు. ఆ సమయంలో మనం సహనం చూపిస్తే మనం బలంగా రూపుదిద్దుకుంటాం" అని వివరించారు. 'ప్రతి కష్టం మనకోసం అల్లాహ్ పెట్టే ఒక పరీక్ష, ఒక బహుమానం' అనే 'దివ్య ఖుర్‌ఆన్' వాక్యాలను చదివి వినిపించారు.



'కష్టాల్లో సహనం చూపించేవారికి అల్లాహ్ మేలు చేస్తాడు' అనే విషయం ఆ బాలుడికి అర్థమయింది. గురువుకు సలామ్ చేసి ఇంటికి బయలుదేరాడు.


• మహమ్మద్ వహీదుద్దీన్

సహజయోగ

భక్తే కాదు, విశ్వాసమూ ప్రధానమే

భగవంతుణ్ణి ప్రసన్నం చేసుకోవాలి. ఇది ప్రతి భక్తుడూ కోరుకొనే విషయమే. కానీ ఇది అంత సులభమైనది కాదు. భగవంతుడి ఆశీస్సులు పొందాలంటే... ఆయనపై అనన్యమైన భక్తి, అపరిమితమైన విశ్వాసం ఉండాలి. అంతేకాదు, తమ కోరిక స్వార్థ ప్రయోజనాలకోసం కాకుండా... ప్రజాహితంగా, సమాజహితంగా ఉండాలనేది కూడా భక్తులు గ్రహించాలి. పరమేశ్వరుడిమీద మన నమ్మకం ఎంత కచ్చితంగా, ఎంత నిజాయితీగా ఉండాలో సహజయోగ ప్రదాత శ్రీమాతాజీ నిర్మలాదేవి ఒక కథలో వివరించారు.

దేవుడికి ప్రీతిపాత్రుడైన ఒక భక్తుడు ఆయనను దర్శించుకోవడానికి బయలుదేరాడు. దారిలో ఒక ముని ఎదురుపడ్డాడు. అతను దేనికోసమో ఎదురుచూస్తున్నట్టు కనిపించాడు. "నేను భగవంతుణ్ణి కలుసుకోవడానికి వెళ్తున్నాను. నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పు. ఆయనకు తెలియజేస్తాను" అన్నాడు ఆ భక్తుడు. "అలాగా... సంతోషం. నాకు తినడానికి ఇప్పటివరకూ ఆహారం రాలేదు. కాస్త తొందరగా ఏర్పాటు చేయమని భగవంతుడికి చెప్పండి" అన్నాడు ఆ ముని. అతను తనను ఎగతాళి చేస్తున్నాడనుకున్న ఆ భక్తుడు తన ప్రయాణాన్ని కొనసాగించాడు. మరికొంత దూరంలో మరో ముని తారసపడ్డాడు. అతను తల్లక్రిందులుగా, ఎంతో క్లిష్టతరమైన తపస్సు చేస్తూ నానా తిప్పలూ పడుతున్నాడు. "నేను భగవంతుడి దగ్గరకు వెళ్తున్నాను. నీ గురించి ఏదైనా చెప్పమంటావా?" అని అడిగాడు భక్తుడు. "ఆయన దర్శనం కోసం నేను ఎంతో కాలంగా తపస్సు చేస్తున్నాను. ఇంకా ఎంతకాలం ఎదురుచూడాలో అడుగు" అన్నాడతను. 'సరే'నంటూ ఆ భక్తుడు తన ప్రయాణాన్ని కొనసాగించాడు. భగవంతుణ్ణి కలుసుకున్నాడు. భగవంతుడు అతణ్ణి కుశల ప్రశ్నలు అడిగాడు. "ఇంకా ఏదైనా అడగాలా?" అన్నాడు. అప్పుడు ఆ భక్తుడు రెండో ముని సందేహాన్ని చెప్పాడు. "కంగారేమీ లేదు. అతను ఇంకా తపస్సు చేయాల్సిందే" అన్నాడు. ఆ తరువాత మొదటి ముని కోరిక గురించి చెప్పాడు. భగవంతుడు వెంటనే తన సేవకులను పిలిచి... ఆ ముని కోరుకున్న ఆహారాన్ని వెంటనే పంపించాలని ఆజ్ఞాపించాడు. "అదేమిటి స్వామీ! అంత కఠోర తపస్సు చేస్తున్న వ్యక్తిని ఇంకా కొంతకాలం వేచి ఉండాలంటున్నారు. తిండికోసం ఆరాటపడుతున్నవాడికి వరం ప్రసాదించారు. ఎందుకని?" అని అడిగాడు భక్తుడు. "సరేగానీ... ఆ మునులతో నేను భగవంతుణ్ణి కలిసే సమయానికి ఆయన సూది బెజ్జం నుంచి ఒంటెను బయటకు తీస్తున్నాడు" అని చెప్పు. అంతే! అప్పుడు నీకే అర్థమవుతుంది" అన్నాడు దేవుడు.



అది హృదయం లోతుల్లోంచీ రావాలి...

ఆయన దగ్గర సెలవు తీసుకున్న భక్తుడు అక్కడినుంచి బయలుదేరాడు. తపస్సు చేసుకుంటున్న ముని దగ్గరకు వచ్చాడు. "నువ్వు ఇంకా తపస్సు చేయాల్సి ఉందని దేవుడు చెప్పాడు. అయితే ఆయనను కలుసుకున్నప్పుడు... సూది బెజ్జంలోనుంచి ఒక ఒంటెను తీస్తూ ఉంటే కళ్ళారా చూసి ఆశ్చర్యపోయాను" అన్నాడు. అప్పుడు ఆ ముని "అది అసాధ్యమైన కార్యం. నువ్వు ఆయన దగ్గరకు వెళ్ళలేదు. కేవలం నన్ను నమ్మించడం కోసం ఇలా చెబుతున్నావు" అని కొట్టి పారేశాడు. ఆ తరువాత... తను మొదట కలుసుకున్న ముని దగ్గరకు భక్తుడు వెళ్ళాడు. అప్పటికే ఆ ముని... తనకు దేవుడు పంపిన ఆహారం తిని ఆనందంలో ఉన్నాడు. "భగవంతుడు సూది నుంచి ఒంటెను బయటకు తీయడం చూసి ఆశ్చర్యం కలిగింది. అలాంటి అద్భుతాన్ని ఎప్పుడూ చూడలేదు" అని చెప్పాడు భక్తుడు. అందుకు ఆ ముని "ఇందులో అద్భుతం కానీ, ఆశ్చర్యపడాల్సినది కానీ ఏముంది? ఆయన సర్వేశ్వరుడు. ఆయనకు సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. ఒంటెను ఏమిటి? సూది బెజ్జంలోంచి విశ్వాలన్నిటినీ తీయగల సమర్థుడు" అని చాలా ధీమాగా చెప్పాడు. భక్తి శ్రద్ధలు మాత్రమే కాదు, భగవంతుడి మీద అచంచలమైన విశ్వాసం తప్పనిసరిగా ఉండాలని చెప్పే అనేక ఉదాహరణలు మన పురాణ గ్రంథాలలో ఉన్నాయి. పైన చెప్పిన కథలో మనం తెలుసుకోవాల్సినది ఏమిటంటే... భగవంతుడి శక్తి మీద భక్తుడికి ప్రగాఢ విశ్వాసం ఉండాలి. ఆ విశ్వాసం హృదయం లోతుల్లోంచీ రావాలి. ఆత్మ ద్వారా వ్యక్తం కావాలి.

అన్నీ సాధ్యమే...

కుండలినీ జాగృతి ద్వారా ఆత్మ సాక్షాత్కారం పొందిన సహజ యోగులకు... వారి ఆత్మ విశ్వాసం ద్వారా ఇది సులభసాధ్యం అవుతుంది. అప్పుడు అది అంధ విశ్వాసం కాదు. ఆత్మ వికాసంతో సాధించుకున్న విశ్వాసం. మనలో నిగూఢంగా, నిద్రాణ స్థితిలో ఉన్న దివ్యశక్తి అయిన కుండలినీ శక్తి... ఒక సద్గురువు సమక్షంలో జాగృతి చెందాలి. ఆత్మసాక్షాత్కారాన్ని అనుభూతిపరంగా మనం స్వయంగా గ్రహించాలి. భగవంతుడి ప్రేమను, అనుగ్రహాన్ని తక్కువగా అంచనా వేసుకోలేం కదా! మరి ఆత్మ సాక్షాత్కారాన్ని ఆయన సునాయాసంగా ప్రసాదిస్తాడనే విషయంలో సందేహం ఎందుకు? అంతా ఆయన ఇష్టప్రకారమే జరుగుతుంది. ఆయనను ప్రశ్నించడానికి, అంచనా వేయడానికి మనమెవరం? మనకు ఉండవలసినది ఆయన మీద, ఆయన శక్తి మీద తిరుగులేని విశ్వాసం మాత్రమే. దాని ద్వారా అన్నీ సాధ్యమేనని నమ్మాలి.



డాక్టర్ పి. రాకేష్, 8988982200
'పరమ పూజ్యశ్రీ మాతాజీ నిర్మలాదేవి, సహజయోగ ట్రస్ట్', తెలంగాణ

దైవమార్గం

అత్తాకోడళ్ల కథ

బైబిల్‌లో రూతు కథ ఆసక్తికరంగా ఉంటుంది. అత్తాకోడళ్ళకు సరిపడదనేది లోకంలో స్థిరపడిన సాధారణమైన అభిప్రాయం. అందుకు భిన్నంగా... 'అత్తా కోడళ్ళంటే ఇలా ఉండాలి' అనేలా నయోమి, రూతు దర్శనమిస్తారు. కోడలిలో అత్తకు బాధ్యత కలిగిన కుమార్తె కనిపిస్తే, కోడలికి అత్తలో ప్రేమమయి అయిన తల్లి గొంతు వినిపిస్తుంది.

బెత్లెహేములో నివసించే నయోమి యూదు మతాన్ని అనుసరించే వ్యక్తి. ఆమెకు ఇద్దరు కుమారులు. భర్త మరణంతో, అనంతరం తమ ప్రాంతంలో కరువు ఏర్పడడంతో... బిడ్డలతో పాటు మోయబ్ ప్రాంతానికి బతుకుతెరువు కోసం నయోమి పయనమైంది. అక్కడే తన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసింది. ఆమె కోడళ్ళు ఇద్దరూ యూదులు కాదు. అన్యమతస్తులు. కాగా... కొన్నాళ్ళకు నయోమి కుమారులు ఇద్దరూ మరణించారు. వారికి పిల్లలు లేరు. ఈ పరిస్థితుల్లో... తన సొంత ప్రాంతమైన బెత్లెహేముకు తిరిగి వెళ్ళాలని నయోమి నిర్ణయించుకుంది. కోడళ్ళను పిలిచి... "మీరు ఇక్కడే... మీ తల్లితండ్రుల దగ్గర ఉండిపోండి" అని చెప్పింది. ఒక కోడలు సరేనంది. మరో కోడలైన రూతు "నీవే నాకు తల్లివి, తండ్రివి. వయసు ఉడిగిపోయి, కష్టపడలేని సమయంలో నిన్ను ఇలా విడవడం నాకు భావ్యం కాదు. నిన్ను ఒక్కదాన్నీ విడిచిపెట్టి నేను ఎలా సంతోషంగా ఉండగలను? నీతోనే నా పయనం, నా జీవనం. నీ దేవుడే నా దేవుడు" అని చెప్పింది.

అలా అత్తగారితోనే ఉండిపోయిన రూతు... క్రమంగా అత్త కొలిచే దేవుణ్ణి ఇష్టపడింది. నయోమిని తన తల్లిలా ప్రేమించింది. నయోమి కూడా తన కోడలు గురించి, ఆమె భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలుపెట్టింది.

బెత్లెహేముకు తిరిగి వచ్చిన తరువాత... తన దగ్గర బంధువైన బోయజు అనే పెద్ద భూస్వామి పొలంలో పరిగె ఏరుకోవడానికి రూతును నయోమి పంపింది. రూతు అందం, వినయం, అత్తగారికి చేసే సేవలు చూసి మనసు పడిన బోయజు... ఆమెను తన భార్యగా స్వీకరించాడు. వారికి ఒక కుమారుడు. ఆ రూతు... క్రీస్తు వంశానికి పూర్వీకురాలు. ఆ అత్తాకోడళ్ళ మధ్య ప్రగాఢంగా అల్లుకుపోయిన బంధాలు ప్రతి కుటుంబంలో నెలకొనవలసిన విలువైన ఆదర్శంగా ఎప్పటికీ నిలుస్తాయి.



అత్తాకోడళ్ళకు సరిపడదనేది లోకంలో స్థిరపడిన సాధారణమైన అభిప్రాయం. అందుకు భిన్నంగా... 'అత్తా కోడళ్ళంటే ఇలా ఉండాలి' అనేలా నయోమి, రూతు దర్శనమిస్తారు. కోడలిలో అత్తకు బాధ్యత కలిగిన కుమార్తె కనిపిస్తే, కోడలికి అత్తలో ప్రేమమయి అయిన తల్లి గొంతు వినిపిస్తుంది.


• డాక్టర్ యం. సోహినీ బెర్నార్డ్
9866755024

జెన్ కథ

మూర్ఖ శిఖామణి

జపాన్‌లో ఒక గొప్ప జెన్ గురువు ఉండేవాడు. అతని పేరు ర్యోకాన్. అందరూ 'మూర్ఖ శిఖామణి' అని పిలిచేవారు. ర్యోకాన్ వింత ప్రవర్తనే దానికి కారణం. కానీ అతను సామాన్యమైన గురువు కాదు. ఎందరికో అతీంద్రియానుభవాన్ని కలిగేలా చేసిన మహనీయుడు. ర్యోకాన్ చాలా చిన్న వయసులోనే ఇంటి నుంచి బయటకు వచ్చేశాడు. కొషోజీ ఆలయంలో ఏకాంతంగా గడిపేవాడు.

ఒక రోజు కోకుసెన్ అనే గురువు ఆ ఆలయానికి వచ్చాడు. ఆయనలో ఏదో శక్తి ర్యోకాన్‌ను ఆకర్షించింది. ఆయనకు ఇతను శిష్యుడయ్యాడు. ఆయన వెంట ఎట్సుంజీ మఠానికి వెళ్ళి.... అక్కడ ధ్యానంలో గడిపేవాడు. కొన్నేళ్ళకు కోకుసెన్ మరణించాడు. ఆలయంలో పూజారిగా ఉండడం ర్యోకాన్‌కు ఎప్పుడూ ఇష్టం లేదు. కాబట్టి తనకు నచ్చిన విధంగా, నచ్చిన చోట ఉండాలని నిర్ణయించుకొని... తీర్థయాత్రలు చేశాడు. కవితలు రాస్తూ, పిల్లలతో ఆడుతూ, పాడుతూ గడిపేవాడు. జెన్ సన్యాసులు సాధారణంగా మాంసం తినేవారు కాదు. కానీ ఎవరైనా చేపలను వడ్డిస్తే ర్యోకాన్ హాయిగా తినేవాడు. "నేను చేపలను తింటాను. ఈగలకు, దోమలకు నా దేహాన్ని విందు భోజనం కింద ఆనందంగా సమర్పిస్తాను" అంటూ ఉండేవాడు. పండుగల్లో మహిళలు మాత్రమే పాల్గొనే కార్యక్రమాలు కొన్ని ఉండేవి. ర్యోకాన్ స్త్రీ వేషధారణలో వెళ్ళి ఆ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు.



అతని కుటీరానికి ఒక రోజు రాత్రి ఒక దొంగ వచ్చాడు. ఏదీ దొరక్క, అతను వెళ్ళి పోతూ ఉంటే... రోకాన్ అతన్ని ఆపాడు. "ఉత్త చేతులతో నా ఇంటి అతిథి వెళ్ళరాదు. ఇదిగో! నా వస్త్రాన్ని తీసుకువెళ్ళు" అంటూ తాను కట్టుకున్న వస్త్రాన్ని అతనికి ఇచ్చేశాడు. దిగంబరంగా కూర్చొని ఆకాశంలో చంద్రుణ్ణి చూస్తూ పరవశించిపోయాడు. ఎప్పుడూ ఏకాంతంగా నడుస్తూ, హృదయం నుంచి పొంగి పొరలే కవితల్ని వర్షిస్తూ హాయిగా గడిపే ర్యోకాన్‌కు శిష్యులంటూ ఎవరూ ఉండేవారు కాదు. కానీ ఎందరో ఆయననుంచి ప్రేరణ పొంది ధ్యానం చేసేవారు. ధ్యానంలో అత్యున్నత శిఖరాలను అందుకొనేవారు. ఆధ్యాత్మిక చింతనలో నిమగ్నమైన ర్యోకాన్ లౌకిక విషయాలను ఎలాంటి క్రమం లేకుండా అనుసరించేవాడు. చెప్పులను తలమీద పెట్టుకొనేవాడు. వస్త్రం లేకుండా వీధుల్లో నడిచేవాడు. తలపైన ఉండవలసిన టోపీని కాలికి తగిలించుకొనేవాడు. తనలోతాను నవ్వుకొనేవాడు. ఇదంతా గమనించిన ప్రజలు అతణ్ణి 'మూర్ఖ శిఖామణి' అంటూ వ్యవహరించేవారు. ఒక గ్రామంలో ర్యోకాన్‌ని దొంగగా భావించిన ప్రజలు అతణ్ణి సజీవంగా పాతి పెట్టారు. ర్యోకాన్‌తో పరిచయం ఉన్న టైషన్ అనే సన్యాసిని ఈ వివరాలను లోకానికి వెల్లడిస్తూ... ఆయనను జ్ఞాన శిఖామణిగా కీర్తించింది.

• రాచమడుగు శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
శుక్రవారం 18 జూలై 2025

అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జన్నారం, జూలై17 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీసుస్టేషన్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముజాఫర్ అలీ, ఎఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇసాక్,సుధాకర్ నాయక్, నందు నాయక్, దుమ్మల రమేశ్, మామిడిపెల్లి ఇంధయ్య, మాణిక్యం, షాకీర్ అలీ పాల్గొన్నారు.

టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : టాస్క్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు ప్రాధాన్యత రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో ఉన్న టాస్క్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రపంచ యూత్ స్కిల్ డే పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ నెల 15న ప్రపంచ యూత్ స్కిల్ డే సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరాచన పోటీలు నిర్వహించామని, ఈ పోటీల్లో గెలుపొందిన మేఘన, అంజలియాదవ్‌లకు బహుమతులు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ రీజనల్ మేనేజర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

● అనాధ పిల్లల రక్షణ, ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో అనాధలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కాసిపేట, జూలై17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జిల్లా రీజనల్ మేనేజర్ ప్రభుదాసు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమానికి ఆయన అతిథి గాహాజరై మాట్లాడారు. మండలంలోని ప్రతిఒక్కరు తప్పనిసరిగా బ్యాంక్‌లో సేవింగ్ ఖాతా కలిగి ఉండాలన్నారు. తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు. ముత్యంపల్లి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కైసర్ రజా,ఫీల్డ్ ఆఫీసర్ సాయిక్రిష్ణ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌గా చంద్రయ్య బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పి. చంద్రయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కుమార్‌దీపక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. చంద్రయ్య గతంలో వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్‌ను పౌరసంబంధాల అధికారి కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

వంద రోజులు.. శాతం..!

పైలట్ మండలంలో నూరు శాతం అక్షరాస్యత



పెద్దనపల్లి పంచాయతీలో రాత్రిబడికి హాజరైన గ్రామస్థులు



మల్కేపల్లి రాత్రి బడిని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

- కలెక్టర్ ప్రత్యేక చొరవతో మంచి ఫలితాలు
- నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం

మంచిర్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): అది మారుమూల గిరిజన మండలం. నిరక్షరాస్యులు అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలు. పైగా ఏజెన్సీ ఏరియా అక్షరాస్యతా శాతం అంతగా లేని ఆ మండలంలో కేవలం వంద రోజుల్లో.. నూరు శాతం అక్షరాస్యతను సాధించారు అక్కడి ప్రజలు. కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వయోజన విద్యాశాఖ ఈ ఘనత సాధించింది. జిల్లాలోనే ఎక్కడలేని విధంగా నూరు శాతం అక్షరాస్యతా శాతం సాధించిన మండలంగా కాసిపేట రికార్డుల్లోకి ఎక్కింది. కాసిపేట మండలంలో మొత్తం 22 గ్రామ పంచా యతీలు ఉన్నాయి. మండలంలో 32,749 మంది జనాభా ఉన్నారు. అక్షరాస్యతా కేవలం 60.58శాతం మాత్రమే ఉంది. మండలంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ, సింగరేణి భూగర్భగని ఉండటంతో కొంతమంది ఆ పరిశ్రమలలో ఉద్యోగాలు చేస్తుండగా, అధికశాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండల జనాభాలో అధికశాతం గిరిజనులే ఉండటంతో అభివృద్ధి కొంత మేర వెనుకబడి ఉందనడంలో అతి శయోక్తి లేదు.

కలెక్టర్ నేతృత్వంలో....

అధికంగా గిరిజనులు ఉన్న మండలం కావడంతో కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక దృష్టి సారించారు. అధికశాతం ప్రజలు నిరక్షరాస్యులు కావడంతో వారిని అక్షరాస్యులుగా మార్చాలన్న లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ప్రజలకు చదవడం, రాయడం నేర్పించడం కోసం వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామ పంచాయతీలో రాత్రి బడులు ప్రారంభించారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అక్షరాస్యతా పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. ఇందులో భాగంగా నిరక్షరాస్యులను గుర్తిస్తుండగా, మంచిర్యాల జిల్లాలో ఇప్పటి వరకు 30,636 మందిని నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా త్వరలో 3030 సెంటర్లు కూడా ఏర్పాటు చేయనున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి బడులు ఇంకా ఎక్కడా ప్రారంభం కాకముందే ప్రత్యేకంగా కాసిపేట మండలంలో ప్రారంభమై విజయవంతంగా వంద రోజులు కూడా పూర్తి చేసుకోవడం గమనార్హం.

బోధనకు ప్రత్యేకంగా వలంటీర్లు...

కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో రాత్రి బడులు నిర్వహించేందుకు 22 మంది వలంటీర్లను నియమించారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మే 2025 వరకు రాత్రి బడులు కొనసాగగా, 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు ప్రతిరోజూ 7.30 నుంచి 9.30 వరకు చదవడం, రాయడం నేర్పించడం వలంటీర్ల విధి. అలా వంద రోజుల వ్యవధిలో గ్రామానికి చెందిన 3,562 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. రాత్రి బడులను జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్ క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ వలంటీర్లకు అవసరమైన...

....మిగతా 6లో

పాలిటెక్నిక్ కళాశాల నిర్వహణపై ఆగ్రహం

బెల్లంపల్లి, జూలై17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నిర్వహ ణకు జూనియర్ సివిల్ జడ్జి ముకేశ్ ప్రిన్సి పాల్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలను ఆకస్మి కంగా సందర్శించారు. కళాశాల పరిసరాల్లో అపరిశుభ్రంగా ఉన్నాయని ముల్లపొదలు, చెట్లతో ఉండడంతో పాములు, తేళ్ల వస్తే ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించారు. అనంతరం విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

రైల్వే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగులకు దక్షిణ మధ్య రైల్వే కల్పిస్తున్న సదుపాయాలను, రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ ఆర్‌మూర్తి పేర్కొన్నారు. గురువారం మంచిర్యాల రైల్వేస్టేషన్‌లో దివ్యాం గులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు రాయి తీలను కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ పాస్ సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ్ జనిఐడీ.ఇండియన్‌రైల్. జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా కొత్తగా పాస్ పొందడమే కాకుండా పాత పాస్‌లను కూడా రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. కొత్తవ్యవస్థ ద్వారా దివ్యాంగులు రైల్వేస్టేషన్‌కు వెళ్లకుండా ఇంటి వద్ద నుంచి పాస్‌లను పొందవచ్చన్నారు. రైల్వే ప్రమాణాలతో కూడిన కార్డు ప్రభుత్వ వేదికలపై సమర్థవంతంగా వినియోగిం చుకోవచ్చన్నారు. దేశవ్యాప్తంగా అన్నిరకాల దివ్యాంగులకు ఇది ఉపయోగపడుతుం దన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ దేవేందర్, రామగుండం ఇన్‌స్పెక్టర్ రవికుమార్, దివ్యాంగుల సంఘం నాయ కులు సత్యనారాయణ పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

పట్టించుకోని అధికారులు

కాసిపేట, జూలై17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ భూములను అధికారపార్టీ నాయకులు యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరు పట్టిం చుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో ఏకంగా ఆరు దరఖాస్తులు ప్రభుత్వ భూములను సంరక్షించాలని ప్రజా సంఘాల నాయకులు దరఖాస్తులు చేయడం విశేషం. పల్లంగూడ శివారులోని 27/1లో 78 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి గోషాల నిర్మించారు. బుగ్గగూడెం రాజులకుంట చెరువు కాల్వను సైతం కబ్జా చేసి నీరు రాకుండా అడ్డుకట్ట వేశారు.

దర్మరావుపేట శివారులోని 13వ సర్వే నెం బర్‌లో 53.12 ఎకరాలు, సర్వేనెంబర్ 11లో 143.06 ఎకరాల భూ మిని స్థానిక నాయకులు కబ్జాకు పాల్పడ్డారు. ధర్మరావుపేట శివా రులో ఊరచెరువు సమీపంలో గుట్టబోరుతోపాటు శ్మశాన వాటికను సైతం వదలకుండ దర్జాగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారు. అలాగే గురువాపూర్ శివారు ప్రాంతంలో 250 ఎకరాల జంగుసిపాయి భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంతో అధికారపార్టీ నాయకులు స్వేచ్ఛగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. దీనిపై ప్రత్యేకాధిరులను నియమించి విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలి.



ధర్మరావుపేటలో కబ్జాకు గురైన గుట్టబోరు

కబ్జా చేసిన వారికి నోటీసులు..



ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారందరికి నోటీసులు అందజేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా సాగు చేసుకుంటున్న వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎవరిని ఉపేక్షించేదిలేదు. అక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టాం. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

- భోజన్న, తహసీల్దార్ కాసిపేట

అంగడి మైసమ్మ బోనాలు



నస్పూర్‌లో కూరగాయల వ్యాపారుల బోనాల పండగలో పాల్గొన్న వ్యాపారులు

నస్పూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలో అన్నపూర్ణ కూరగాయల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో గురువారం అంగడి మైసమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్ నుంచి వారసంత వరకు బోనాల ఊరేగింపు జరిపారు. డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బోనాల జాతర ఊరేగింపు వ్యాపారులు ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, అధ్యక్షురాలు బియ్యాల లలిత, వ్యాపారులు అల్లంకొండ శశిరేఖ, ధకణి రాజు, రాస రాజు, కోమల, లక్ష్మీ, పోసవ్వ, లావణ్య రాకేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలి

● జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు



ఘన్‌పూర్‌లో అధికారులకు సూచనలు ఇస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు

నెన్నెల, జులై 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలను స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆయన మండలంలోని ఘన్‌పూర్, గొళ్లపల్లి, మైలారం గ్రామాలను గురువారం సందర్శించి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లోపిస్తే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందన్నారు. మురికి కాలువలు, రోడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. రోడ్ల పక్కన పిచ్చిమొక్కలు, చెత్త లేకుండా జాగ్రత్త పడాలన్నారు. పల్లెల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తీసుకెళ్లి తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రిసైక్లింగ్ యూనిట్‌కు తరలించాలన్నారు.

జీపీ కార్యాలయాల్లో రికార్డు లు పరిశీలించి, నిధుల వ్యయం గూర్చి వాకా బు చేశారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. హెల్త్‌సబ్ సెంటర్‌ను సందర్శించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు పద్మ నాభం, వనిత, సాయితేజ ఉన్నారు.

నియోజకవర్గానికి నిధులు కేటాయించాలి

● డిప్యూటీ సీఎంను కోరిన ఎమ్మెల్యే వినోద్



డిప్యూటీ సీఎంతో ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి,జూలై17(ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకనిధులు కేటాయించాలని కోరుతూ గురువారం ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కను ఎమ్మెల్యే వినోద్ కలిసి కోరారు. పట్టణంలో పలు వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంకోసం అదే విధంగాపలు మండలాల్లో రహదారుల ఏర్పాటు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

నాణ్యత లేని భోజనం పెడుతున్నారు

● లక్షెట్టిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

లక్షెట్టిపేట, జులై 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో కొద్ది రోజులుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటూ విద్యార్థుల తల్లితండ్రులు గురువా రం ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు ఇలాంటి భోజనం పెడుతున్నారేంటని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ప్రశ్నిస్తే తమ ఇష్టం అంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

నాణ్యత లేని భోజనం తినలేకపోతున్నామంటూ పి ల్లలు ఇంటికి వచ్చి ఏడుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం సుమారు 10మంది విద్యార్థులకు భోజనం సరిపోలేదని, సగం కడుపుతోనే తరగతి గదిలోకి వెళ్లగా ఉపాధ్యాయులు గమనించి విద్యార్థు లకు బిస్కట్ ప్యాకెట్లు అందించినట్లు విద్యార్థులు, తల్లితండ్రులు చెబుతు న్నారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాలకు చేరుకుని హెచ్‌ఎంతో పాటు ఇన్‌చార్జిలను నిలదీసారు. వెంటనే మధ్యాహ్న భోజన కా ర్మికులను మార్చాలని రెండు రోజుల క్రితం హెచ్‌ఎంకు వినతిపత్రం ఇచ్చా రు. కానీ నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదంటూ పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎంఈవో శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం సరిగ్గా పెట్టడం లేదని తల్లితండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ వి షయం కార్మికులకు చెబితే వాళ్లు తమ మాట లెక్క చేయడం లేదన్నారు. ఏళ్ల నుంచి ఇక్కడే పనిచేస్తున్నాం ఎలా పెట్టాలో తెలియదా అంటూ సమాధానం ఇస్తున్నారని ఎంఈవో చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం అన్నారు.

వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



భీమారంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

భీమారం, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం వన మహోత్సవంలో భాగంగా భీమారం మండల కేంద్రం, ఆరేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రెండు వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. జిల్లా కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. నాణ్యమైన బోధన అందించాలన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉ పాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ని ర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వ రగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజనం నాణ్య తను పరిశీలించారు. 8వ తరగతి గదులను సందర్శించి మరమ్మతుల కు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారు లకు సూచించారు. తాజా కూరగాయాలతో నాణ్యమైన నిత్యావసర సరుకులతో భోజనం చేయాలన్నారు. వంట చేసే వారు శుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులకు శుద్ధమైన నీటిని అందించాలన్నారు. వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో మధుసూదన్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

లక్షెట్టిపేట, జూలై 17(ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలో రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్, అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని సంఘ సభ్యులు డిమాండ్ చేసారు. గురువారం దాడికి నిరసనగా స్థానిక ఊత్కూర్ చౌ రస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించి నిరసన వ్యక్తం చేసారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగ రచయితను అవమానించడం సరికాదన్నారు. సబ్బండ వర్గాల హక్కుల ప్రదాత మన బీఆర్ అంబేద్కర్ అని గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు, సభ్యులు నర్సయ్య, లింగయ్య, బైరం లింగన్న, అక్కనపెల్లి శిల్పితి, అల్లంపల్లి రమేష్, లింగంపల్లి సుధాకర్, రాజశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



లక్షెట్టిపేట, జులై 17(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1985-86వ సంవత్సరం ఇదే పాఠశాలలో 10వతరగతి చదువుకున్న విద్యార్థులు సుమారు 20ఏళ్లతర్వాత ఒకే వేదికపై కలుసుకున్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు.